సేవాపక్వాడలో మొక్కలు నాటిన ఎంపీ



మొక్కలు నాటుతున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సేవాపక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లో బీజేపీ ఎంపీ డా.కె.లక్ష్మణ్ మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ దేశ వ్యాప్తంగా చెట్లు నాటడం ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామన్నారు. అమ్మ పేరుతో ఒక మొక్క అంటూ మరోసారి దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు మోదీ అభిమానులు మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహాకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, పార్టీ నేతలు రమేష్‌రామ్, నవీన్‌కుమార్, రత్నసాయిచంద్, దామోదర్, శ్రీకాంత్, సురేష్ పాల్గొన్నారు.

నమో యువ రన్‌కు తరలివెళ్లిన బీజేపీ నేతలు

ముషీరాబాద్: డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం బీజేపీ ఆదివారం ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన 3కే నమో యువ రన్‌కు బీజేపీ ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్ల అధ్యక్షులు కంచిముదిరాజ్, రాజశేఖర్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నాయకులు తరలివెళ్లారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్‌ను కలిసి మద్దతు పలికారు.

● **బర్కత్‌పుర:** నెక్లెస్‌రోడ్‌లో ఆదివారం నిర్వహించిన నమో యువ రన్‌ఫర్ డ్రగ్స్ ఫ్రీ నేషన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● **నల్లకుంట:** అంబర్‌పేట నియోజకవర్గం మహిళామోర్చా ఆధ్వర్యంలో బాగ్‌అంబర్‌పేటలో ఆత్మనిర్భర్ వికసిత్ స్వచ్ఛ భారత్, ఆపరేషన్ సిందు అంశాలపై పలు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విజేతలకు బీజేపీ హైదరాబాద్ మహిళామోర్చా ప్రధానకార్యదర్శి బి.జ్యోతి సర్టిఫికెట్‌లు, మెమోంటోలను ప్రదానం చేశారు.

'సదర్ సమ్మేళనానికి రూ.25 కోట్లు కేటాయించాలి'

బర్కత్‌పుర, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అధికారికంగా నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లను కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. యాదవ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండగగా జరుపుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని ఇది రాష్ట్రంలోని యాదవులందరూ హర్షిస్తున్నారని అన్నారు. ఆదివారం బర్కత్‌పురలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల అక్టోబరులో జరిగే సదర్ సమ్మేళనం అధికారికంగా జరగనున్నదని ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి రూ.25 కోట్ల నిధులను విడుదల చేయాలని కోరారు. సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించడానికి సహకరించిన మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, ఎంపీ ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా దసరా ఉత్సవాల నిర్వహణకు కృషి

కవాడిగూడ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ గౌతమ్‌కుమార్ పటేల్, ఆలయ ఈవో కె.సాంబశివరావు తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈనెల 22వ తేదీన ప్రారంభమై అక్టోబరు 2వ తేదీ వరకు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాలను వారు వివరించారు. ఈ ఈసమావేశంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ సతీష్, ప్రధానఅర్చకులు సాత్విక్‌శర్మ, రాజేశ్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

దేవునితోటలోని భవానీ శంకర్ ఆలయంలో..

ముషీరాబాద్, సెప్టెంబర్ 21 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ దేవునితోటలోని భవానీ శంకర్ ఆలయంలో సోమవారం నుంచి దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయన కమిటీ చైర్మన్ మేడి సురేష్‌కుమార్, దేవాదాయ శాఖ ఈవో జ్యోతి తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో శరన్నవరాత్రి మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరించి, మాట్లాడారు. 22వ తేదీన అమ్మవారికి బాలత్రిపుర సుందరీగా, 23న గాయత్రిదేవిగా, 24న అన్నపూర్ణదేవిగా, 25న మంగళగౌరీ దేవిగా , 26 మహాలక్ష్మీదేవిగా, 27న లలితాదేవిగా, 28న రాజరాజేశ్వరి దేవిగా, 29న సరస్వతిదేవి, దుర్గాదేవిగా, 30న మైసాసుర మర్ధిని దేవిగా, 1వ తేదీన భవాని మాతగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. 2వ తేదీన సాయంత్రం 6గంటలకు జమ్మిపూజ ఉంటుందని పేర్కొన్నారు.

ఉగ్రవాద దేశంతో క్రికెట్ మ్యాచ్ సిగ్గుచేటు : ఆప్

కవాడిగూడ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నిత్యం మన దేశంపై విషం కక్కుతున్న ఉగ్రవాద దేశం పాకిస్తాన్‌తో క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం సిగ్గుచేటని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. నగరంలోని లోయర్ ట్యాంక్‌బండ్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఆప్ పార్టీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ మన దేశంపై ఉగ్రవాదులతో దాడులు చేయిస్తున్న పాకిస్తాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడటానికి ప్రధాని మోదీ అనుమతి ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ పార్టీ రాష్ట్ర నేతలు బుర్రా రాముగౌడ్, విజయ్ మల్లంగి ఎండీ మజీద్ యమునాగౌడ్, జిల్లోజు హేమ, సుదర్శన్, డాక్టర్ సోలోమాన్, రాజ్, అబ్దుల్, రాకేష్‌రెడ్డి, జావిద్, షరీఫ్, మౌనిక, లియాకత్‌ఖాన్, వివేకానంద తదితరులతోపాటు ఆప్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీజీఏపీపీఎంఏ నూతన కార్యవర్గం ఎన్నిక

బర్కత్‌పుర, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ, ఆంధ్ర ప్లాస్టిక్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ 2025 - 2026 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం నగరంలో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా నరేంద్ర బల్ద్వా, కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్, కోశాధికారిగా మీల రవిశంకర్, సీనియర్ ఉపాధ్యక్షులుగా భాస్కర్‌రెడ్డి, అరుణ్ లాహోటి, బాలకృష్ణ మాటూరి (ఏపీ); సంయుక్త కార్యదర్శులుగా కిషోర్‌కుమార్, నితిన్ సంఘి ఎన్నికయ్యారు. మరో 18 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

గౌరీశంకర ఆలయం వద్ద అన్నదానం

ముషీరాబాద్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ జయంతి, అమవాస్యను పురస్కరించుకుని బీఆర్ఎస్ ముషీరాబాద్ సీనియర్ నాయకుడు పి.శ్రీధర్‌చారి ఆధ్వర్యంలో ముషీరాబాద్ గౌరీశంకర ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఈ సందర్భంగా విశ్వకర్మ స్వామీజీకి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీధర్‌చారి మాట్లాడుతూ... పేదలను ఆదుకునేందుకు సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ బీఆర్ఎస్ మీడియా సెల్ ఇన్‌చార్జి వీరేశ్, బీసీసెల్ అధ్యక్షుడు వంగాల నర్సింగ్‌రావు, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్‌ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ, మారిశెట్టి నర్సింగ్‌రావు, కృపానంద్ పాల్గొన్నారు.

● **బర్కత్‌పుర:** అమావాస్య సందర్భంగా ఆదివారం ఆర్యవైశ్య సంఘం నింబోలిఅడ్డ ఆధ్వర్యంలో కాచిగూడలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు అల్లాడి సుధాకర్ గుప్తా, కృష్ణమూర్తి, లక్ష్మినారాయణ, బాల్‌రాజ్, శ్రీకాంత్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

రాంనగర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అమావాస్యను పురస్కరించుకుని రాంనగర్ వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాంనగర్ చౌరస్తాలో అన్నదానం కార్యక్రమం జరిగింది. సమితి అధ్యక్షుడు వాడకట్టు రాజు, ప్రధానకార్యదర్శి చల్లా శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమితి చైర్మన్ కాసనగొట్టు రాజశేఖర్‌గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై ఈ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గంజి శ్రీనివాస్, సభ్యులు బుక్క రమేష్, ఎ.ఆంజనేయులు, కూర యాదగిరి, జి.వెంకటేష్, నేతి సత్యనారాయణ, కాలువ వీరేందర్, ఎర్రం శేఖర్, ఎం.శ్రీనివాస్, ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి



బాగ్‌అంబర్‌పేటలో బతుకమ్మ ఆడుతున్న ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, మహిళలు





ముషీరాబాద్ వాలీబాల్ గ్రౌండ్‌లో బతుకమ్మ ఆడుతున్న ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ తదితరులు

ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఎంగిలి పూల బతుకమ్మ టీచర్

ముషీరాబాద్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎంగిలిపూల బతుకమ్మను పురస్కరించుకుని ఆదివారం ముషీరాబాద్, భోలక్‌పూర్‌లో మహిళలు, యువతులు ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ముషీరాబాద్ వాలీబాల్ గ్రౌండ్‌లో స్థానిక కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో మహిళలు ఉత్సాహంగా పాటలుపాడుతూ.. ఆటలాడుతూ సంబరాలు జరుపుకున్నారు. భోలక్‌పూర్ పద్మశాలి కాలనీలో యువతులు, మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ ఆడుతూ మొదటి రోజు పండుగను జరుపుకున్నారు.



అంబర్‌పేటలోని హైమావతి పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, తదితరులు - అంబర్‌పేట, ఆంధ్రజ్యోతి

ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

రాంనగర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలలో బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు మహిళలు ఎంగిలిపూల బతుకమ్మను ఆడి సందడి చేశారు. నియోజకవర్గాలలోని పలు కాలనీలు, బస్తీలలో మహిళలు బతుకమ్మ ఆడి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను నిర్వహించారు. ఈ వేడుకలలో మహిళా కార్పొరేటర్లు, పలు పాఠశాలల టీచర్లు, విద్యార్థులు, అపార్ట్‌మెంట్‌లోని మహిళలు పాల్గొన్నారు.



భోలక్‌పూర్ పద్మశాలి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న యువతులు



భోలక్‌పూర్ మహాత్మానగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలి



కొండా లక్ష్మణ్‌బాపూజీకి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహ, పున్న సత్యనారాయణ



విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

రాంనగర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): బీసీలకు రాజ్యాధికారమే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి నిజమైన నివాళి అని ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఆర్.కృష్ణయ్య పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బీసీలకు రాజ్యాధికారం కోసం కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితాంతం పోరాటం చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం బీసీలందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు రాజునేత, మణికంఠ, జి.రాజ్‌కుమార్. ఎస్.రవికుమార్‌యాదవ్, రాజేష్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ పొలిటికల్ ఫ్రంట్ కార్యాలయంలో..

చిక్కడపల్లిలోని బీసీ పొలిటికల్ ఫ్రంట్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, నాయకుడు అయిలి వెంకన్నగౌడ్ పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనునిత్యం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరు శేఖర్, నాయకులు ఏ.వేణు, శ్రీనివాస్‌గౌడ్; శ్రీరాములుగౌడ్, భిక్షపతిచారి, హరిప్రసాద్, కె.వి.గౌడ్, ఆంజనేయులు, రఘు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని అంబర్‌పేట పద్మశాలి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వర్కాల కృష్ణ, చిలక శివకుమార్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శివం రోడ్‌లోని సంఘం కార్యాలయంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గంగిశెట్టి సత్తయ్య, గోల్నాక డివిజన్ అధ్యక్షుడు పెద్దబొమ్మ దామోదర్, నాయకులు ఈడెమ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

● **కవాడిగూడ:** స్వాతంత్ర్య సమరయోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కలలు కన్న సామాజిక తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఏఎల్ సుధాకర్ గంగపుత్ర పిలుపునిచ్చారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పున్న సత్యనారాయణ తోపాటు కొండా లక్ష్మణ్ బాపూజీ అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.



లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గంగపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు ఏఎల్ సుధాకర్ తదితరులు

లక్ష్మణ్‌బాపూజీ పోరాటం స్ఫూర్తిదాయకం

చిక్కడపల్లి: తెలంగాణ సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం స్ఫూర్తిదాయకమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్ పద్మశాలి ప్రజాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం అశోక్‌నగర్‌లో కొండాలక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో పద్మశాలి ప్రజాసంఘం నాయకులు పున్న సత్యనారాయణ బింగి నవీన్‌కుమార్, దోమలరాజు, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేటలో కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబర్‌పేట పద్మశాలి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు



చిక్కడపల్లిలోని బీసీ పొలిటికల్ ఫ్రంట్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నేటి నుంచి తగ్గనున్న జీఎస్టీ ధరలపై ప్రజలకు అవగాహన

రాంనగర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కేంద ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం మేరకు నేటి నుంచి అమలు కానున్న జీఎస్టీ తగ్గింపు ధరలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బీజేపీశ్రేణులు కృషి చేయాలని బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ సూచించారు. ఆదివారం రాంనగర్ గుండూ ప్రాంతంలో జరిగిన బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జూలై 1, 2017 నుంచి ఒకే దేశం, ఒకే పన్ను నినాదంతో జీఎస్టీ విధానం ప్రవేశపెట్టారని అన్నారు. 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో నిర్మలాసీతారామన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నెల 22 నుంచి జీఎస్టీ తగ్గించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం నారాయణగూడ బ్రిడ్జి నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వరకు జరిగే జీఎస్టీ తగ్గింపు అవగాహన, మోదీకి కృతజ్ఞత కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేషసాయి, శివాజీ, ఎం.సి.మోహన్, కౌండిన్యప్రసాద్, కిషోర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతురన్న పాశం సాయికృష్ణయాదవ్

33 రకాల ధరల తగ్గుదల

కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో సోమవారం నుంచి అమలులోకి రానున్న జీఎస్టీ తగ్గింపు ధరల వల్ల 33 రకాల ప్రాణధార ధరలపై 12 నుంచి 18 శాతం వరకు ఉన్న జీఎస్టీ ఎలాంటి జీఎస్టీ లేకుండా ప్రజలకు అందుబాటులో రానున్నాయని అన్నారు. దీంతో పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీమా, నిర్మాణ, ఆటోమొబైల్, సేవా, విద్య, వ్యవసాయ రంగాలతోపాటు నిత్యావసర వస్తువులపై జీఎస్టీ ధరలు చాలా తగ్గనున్నాయని అన్నారు.

● రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు - అంబర్‌పేట



బీఆర్ఎస్ నాయకురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే

రాంనగర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇటీవల భర్తను కోల్పోయిన బాగ్‌లింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు మరియను ఆదివారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి పార్టీపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శంకర్‌ముదిరాజ్, మన్నె దామోదర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం

ముషీరాబాద్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయమైనవని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. ఆదివారం మిలాద్ ఉన్ నబీ జయంతిని పురస్కరించుకుని ముషీరాబాద్ డివిజన్ పఠాన్‌బస్తీలో గల ఐషాహాల్‌లో మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై మహ్మద్ లియాకత్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్, సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఈ ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ జహంగీర్, ఖదీర్, నాయకులు వాసీం, హజామ్, యూనాస్ పాల్గొన్నారు.

జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం

రాంనగర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 20వ తేదీన చండీఘడ్‌లో జరిగిన సొసైటీ ఆఫ్ కార్డియాలజీ 20వ జాతీయ సమావేశంలో డీడీ కాలనీ నివాసి, నగరంలోని కేర్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణుడు విత్తల సూర్యప్రకాష్‌రావు జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. వెయ్యికి పైగా గుండె సంబంధిత ఆపరేషన్‌లు ఇప్పటి వరకు నిర్వహించడం, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని కీలకోపన్యాసాలు చేసినందుకు ఈ అవార్డు లభించింది.

విజేతలకు బహుమతుల ప్రదానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దేశరాజకీయ చరిత్రలో కీలక మలుపులు తిప్పిన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ అని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవాపక్వాడ కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్‌లోని అభ్యుదయ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. సేవేధర్మం అనే నినాదంతో బీజేపీ ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సంయుక్తరాణి, పూర్ణ, స్కూల్ ప్రిన్సిపాల్ శైలజరామ్, నాగలక్ష్మి, రచన పాల్గొన్నారు.

పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య వార్షికోత్సవం సందర్భంగా వివి ధరంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురు ప్రముఖులకు ప్రతిభాపురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు డా.గణగళ్ల విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్య, వైద్యం, సామాజిక సేవలు. పర్యావరణం, ఉపాధి కల్పన తదితర రంగాల్లో అందిస్తున్న సేవలతోపాటు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేస్తామని, అర్హులైనవారు తమ పేర్లను వచ్చేనెల 10వ తేదీలోపు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9391379903లో సంప్రదించాలన్నారు.

చిక్కడపల్లి ట్రాఫిక్ పీఎస్ సీఐగా ఏడుకొండలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా ఏడుకొండలు నియమితులయ్యారు. బేగంబజార్ లా అండ్ ఆర్డర్ పీఎస్ డీఐగా ఉన్న ఏడుకొండలును చిక్కడపల్లి ట్రాఫిక్ సీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్ ఉత్తర్వులు జారీచేశారు. 2012లో ఎస్‌ఐగా చేరిన ఏడుకొండలు సంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో ఎస్‌ఐగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిక్కడపల్లి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా ఇదే పీఎస్‌లో ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న వీరేశంను బేగంబజార్ డీఐగా బదిలీ చేశారు. ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలును ఎస్‌ఐలు తదితర సిబ్బంది అభినందించారు.

'సభ్యులకు మెరుగైన సేవలు అందించాలి'

రాంనగర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సభ్యులకు మెరుగైన సేవలు అందించేందుకు మరింత కృషి చేయాలని విశ్వభారతి మ్యాక్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ రామకృష్ణ చంద్రమౌళి సొసైటీ ఉద్యోగులకు సూచించారు. ఆదివారం నల్లకుంటలో సొసైటీ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం సీఈవో కె.దయానంద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమయస్ఫూర్తి, సేవానిరతి, సానుకూల దృక్పథం సమాలోచనతో సొసైటీ నడుస్తుందన్నారు. సొసైటీ డైరెక్టర్లు గురువారెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర ఆచార్యులు, పవమానరావు డైరెక్టర్లుగా నియమితులైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌కుమార్, రఘునందన్‌గౌడ్, సుఖేష్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రమాదేవి, ఓంప్రకాష్, రజని, అనిల్, సందేప్, శివ, మాణిక్ పాల్గొన్నారు.